# తుఫాను నష్టంపై పక్కాగా నివేదిక ఉండాలి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** మొంథా తుఫాన్ నష్టం, అంచనాల వ్యవసాయ అధికారులు , క్షేత్ర స్థాయిలో రైతులు పోలాలను సందర్శించి పక్కాగా నివేదిక తయారు చేయాలని, ఏ ఒక్క నష్టపోయిన రైతు మిగలకుండ ప్రతి ఒక్కరిని కవర్ చేయాలనిరాష్ట్ర రవాణ.బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. నిర్ణీత నమూనాలోతుఫాన్ అంచనా నివేదికలుసమర్పించాలని ప్రకటనలో అధికారులను కోరారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి పూర్తి ఆధారాలతో నివేదికను సిద్ధం చేయాలన్నారు. తాత్కలిక మరమ్మతులు, శాశ్వత మరమ్మతులు ఎంత వ్యయంఅవుతుందో అంచనాలతో సహా వివరాలను సమర్పించాలన్నారు. దెబ్బతిన్న పోల్స్, ట్రాన్స్‌ఫార్మార్ వివరాలను అందించాలన్నారు. దెబ్బతిన్న చెరువులు, కాల్వలు, నీటి వనరుల వివరాలను సమర్పించాలన్నారు. ఇతర నిర్మాణాలు, దెబ్బతిన్న ఇండ్ల సంఖ్య చనిపోయిన పశువులు, గొర్రెలు,పౌల్ట్రీ తదితర వివరాలను పక్కాగా తయారు చేసి నష్టపోయిన ప్రజలను సహాయం చేరేలా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 10 నవంబరు, 2025 | పేజీలు : 04


# కాళేశ్వరం క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

## త్రివేణి సంగమ తీరం వద్ద కార్తీక స్నానాల సందడి




**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ శైవక్షేత్రమైన కాళేశ్వరం క్షేత్రానికి ఆదివారం భక్తులు పోటెత్తారు.ఆదివారం సెలవు రోజు కావడంతో తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగున గల మహారాష్ట్ర,ఛత్తీస్ గడ్ తదితర ప్రాంతాల నుండి వేకువజాము నుండే క్షేత్రానికి తరలివచ్చిన క్తులతో భక్తజన సందడిగా మారింది. త్రివేణి సంగమ గోదావరిలో భక్తులు కార్తీక స్నానాలు ఆచరించి నదిలో కార్తీక దీపాలు వదిలి గోదారమ్మకు మొక్కులు చెల్లించారు. తీరం వద్ద ఇసుకతో ఏర్పాటు చేసిన సైకత లింగాలు ఏర్పాటు చేసి వాటికి పూజలు నిర్వహించారు. గోదావరి పుష్కర ఘాట్ తీరం భక్తులతో కిక్కిరిసి భక్తజన సందోహంగా మారాయి.అనంతరం భక్తులు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని స్వామి వారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక అభిషేకాలు,శుభానంద అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. భక్తుల శివనామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామి వారి సర్వదర్శనం క్యూలైన్లు భక్తులతో రద్దీగా మారి బారులు తీయి. ఆలయ ప్రాంగణంలో భక్తులు ఉసిరి, తులసి చెట్ల వద్ద లక్ష వత్తులు, 365 వత్తులతో కార్తీక దీపాలు వెలిగించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. అనంతరం భక్తులు ఆలయ అర్చకులకు దీపదానాలు అందించారు. ఆలయానికి భక్తుల రద్దీతో ఆలయ ఆదాయం గణనీయంగా పెరిగింది. ఆలయంలో భక్తులు ఆచరించిన వివిధ ప్రత్యేక పూజలు, లడ్డూ ప్రసాదాలపై ఆలయానికి రూ.5.73 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ మహేష్ తెలిపారు.

**ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న సినీ నటుడు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయాన్ని ఆదివారం తెలుగు సినీ నటుడు రఘునందన్ కుటుంబ సభ్యులతో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన గుండెజారి గళ్ళంతయిందే, టపాస్ తదితర అనేక సినిమాలలో విలక్షణ పాత్రలో నటించిన ఆయన ప్రస్తుతం మరి కొన్ని సినిమాలలో నటిస్తున్నట్లు తెలిపారు. కొద్ది రోజుల్లో ప్రారంభమయ్యే మరో సినిమాలో పోలీస్ పాత్రలో నటిస్తునన్నట్టు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు ఉన్నారు.

# 'ఎఐ'తో మంచి, చెడు, రెండూ...




ఎఐతో మంచి, చెడు రెండూ ఉన్నాయని టియుడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహాత్ అలీ అన్నారు. గజ్వేల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని 'ఓ ప్రైవేటు గార్డెన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-మీడియా' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో వక్తగా ఉడుముల సుధాకర్ రెడ్డి హాజరయ్యారు.

# ఏడుపాయల క్షేత్రంలో కిక్కిరిసిన భక్తులు



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమెన ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు.. వనదుర్గమ్మ ప్రధాన ఆలయం ముందున్న నదీ పాయ కొంతమేర ప్రవహించడంతో మూలవిరాట్ దర్శనానికి భక్తులకు ఇంకా అనుమతి ఇవ్వలేదు. దీంతో రాజగోపురంలో ప్రతిష్టించిన ఉత్సవ విగ్రహం వద్ద భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు.


వివరాలు మెయిన్‌లో....


# ఇందిరమ్మ ఇళ్ల పేరిట అక్రమ మొరం దందా!

## పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/ములుగు:** ములుగు జిల్లా సమీపంలోని జంగాలపల్లి నుండి ఇంచర్ల గ్రామానికి అక్రమంగా మొరం తరలిస్తూ డబ్బులు దండుకుంటున్నారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నా యి. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నిరుపేద కు టుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వా లని సంకల్పంతో గ్రామాల్లో ఉన్న ప్రజలలో నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి కాంగ్రెస్ ప్రభు త్వం ఇందిరమ్మ ఇండ్లను ప్రవేశపెట్టింది. ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే సమయంలో మొదటి దశలో ప్రతి లబ్దిదారుడు బేస్ మెంట్ పూర్తయిన అనంతరం మొరం పోసుకోవాలి. ఈ సందర్బంలో కొంత మంది అక్రమ మొరం తరిలించే వారు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా మొరం తరలిస్తున్నారు. జిల్లా సమీపంలో ఎర్రి గుట్టమ్మ నుండి ఇంచర్ల గ్రామానికి అక్రమ మొరం తరలిస్తున్నారు. అధికారుల కనుసన్నల్లో ఈ అక్రమ మొరం తరలిస్తున్నారని, అక్రమ మొరంతో వచ్చిన డబ్బులు అధికారులకు అక్రమంగా తరలిస్తున్న వారిగా భాగాలుగా వేసుకొని అక్రమ రవాణా చేస్తున్నట్లు గ్రామాల్లో ప్రజ లు ఆరోపిస్తున్నారు.సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని అక్రమమొరంరవాణాపైచట్టపరంగాచర్యలుతీసుకోవాలని కోరుతున్నారు.

**ఇందిరమ్మ ఇండ్లకేనా మొరం పర్మిషన్?**

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను ప్రవేశపెట్టింది. దీనిపై గ్రామాల్లో కొందరు ఇందిరమ్మ ఇండ్లకేనా మొరం పర్మిషన్ మిగతా వారు ఇల్లు కట్టుకుంటే పర్మిషన్ ఉండగా అని కొంత మంది గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు రాని వారు కట్టుకుంటే వారి పరిస్థితి ఏంటని కొందరు ప్రశ్నిస్తున్నారని ఇందిరమ్మ ఇళ్లు రాని నిరుపేద కుటుంబాలు అలాగే ఇల్లు కట్టుకునే వారు అంటున్నారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చినా వరకేనా మొరం పర్మిషన్ స్వంతంగా కట్టుకున్న వారికి పర్మిషన్ ఉండగా దీనిపై ప్రజలు గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే వారికి అలాగే నిరుపేద కుటుంబాలకు సైతం పర్మిషన్ ఇవ్వాలని అక్రమంగా తరలిస్తున్న మొరంపై రెవెన్యూ అధికారులు, ఐబి అధికారులు వెంటనే స్పందించి అక్రమ మొరం దందాపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

## ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా చంద్రశేఖర్‌గుప్తా



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుని గా చంద్రశేఖర్ గుప్తా ఎన్నికయ్యారు. భీమదేవరపల్లి మండల ఆర్యవైశ్య మహాసభ ఆదివారం నాడు నిర్వహించారు. తదనంతరం కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. హనుమకొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ పర్యవేక్షకులు కొనిశెట్టి మునిందర్ అంచూరి వెంకటరాజం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గం అధ్యక్షుడిగా కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు.ఉపాధ్యక్షులుగా గన్ను శ్రీనివాస్, భూపతి విజయ్, ప్రధాన కార్యదర్శి గా అంచూరి వెంకటరాజం, సహాయ కార్యదర్శిగా బల్లు రమేష్ గౌరవ అధ్యక్షులు గా అంచూరి సదానందం ఎన్నిక కాబడ్డారు. చంద్రశేఖర్ గుప్త మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి తోడ్పడుతానని తనపై ఉంచిన నమ్మకం నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు.

## నియామకంపై కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** తెలంగాణ స్టేట్ ముస్లిం నూర్ భాషా,దూదేకుల బిసిబి వెల్ఫేర్ అసోసియేషన్ అహ్మద్ పాషా నియామకమయ్యారు. ఈ మేరకు తెలంగాణ స్టేట్ ముస్లిం నూర్ భాషా,దూదేకుల బిసిబి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ నియామక పత్రాన్ని ఆదివారం హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో అహ్మద్ పాషా కు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, దూదేకుల ఫెడరేషన్ స్థాపించడానికి యువజన విద్యార్థులను ప్రోత్సహిస్తానని అహ్మద్ పాషా తెలిపారు. తన నియమాగానికి సహకరించిన రాష్ట్ర కమిటీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# టిఎన్‌జిఓ స్థలం కబ్జా చేస్తే ఊరుకోం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** టీఎన్జీవోస్ కాలనీ వంద ఫీట్ల రోడ్ లోని వెంకటేశ్వర స్వామి గుడి ఎదురుగా గల టీఎన్జీవోస్ యూనియన్ కు సంబంధించిన విలువైన స్థలాన్ని కొంతమంది కబ్జా చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి వారి ఆటలు కొనసాగనివ్వబోమని టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ 1982 లో ప్రైవేట్ వ్యక్తుల నుండి పట్టా స్థలాన్ని కొనుగోలు చేసి అట్టి స్థలాన్ని కూడా లేఅవుట్, అప్రూవల్ తో ప్లాట్లుగా మార్చి టీఎన్జిఓస్ కాలనీగా ఏర్పాటు చేసి ఉద్యోగులకు అందించడం జరిగిందని పేర్కొంటూ కూడా నియమ నిబంధన ప్రకారం కొంత మేర స్థలాన్ని పార్కుల, టీఎన్జిఓస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఖాళీగా ఉంచడం జరిగినది అని పేర్కొన్నారు.అందులో భాగంగా వెంకటేశ్వర స్వామి గుడి ఎదురుగా గల రెండు వేల గజాల స్థలం లో టీఎన్జిఓస్ యూనియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు వదిలివేయడం జరిగిందని, అట్టి స్థలము లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం అందించవలసిందిగా టీఎన్జిఓస్ యూనియన్ ప్రభుత్వానికి జిల్లా అధికారుల ద్వారా వినతి పత్రాలను అందించగా ఆర్డిఓ, ఎమ్మార్వో అట్టి స్థలం టీఎన్జీవోస్ యూనియన్ కమ్యూనిటీ హాల్ కొరకే కేటాయించబడినది అని సర్టిఫైడ్ చేసి ప్రభుత్వానికి పంపించడం జరిగినది అని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాగానే అట్టి స్థలంలో టీఎన్జిఓస్ యూనియన్ భవన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయుట కొరకు చూస్తుండగా కొంతమంది అట్టి విలువైన స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తూ బోర్ వేసారని, ఇంకొంత మంది ఆ స్థలంలో ఎప్పటి నుంచో గల గ్రంథాలయాన్ని అర్ధరాత్రి కూల్చివేశారని వారినీ వెంటనే గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో కంప్లైట్ చేశామని పేర్కొన్నారు.కబ్జాదారుల నుండి టిఎన్జీవోస్ యూనియన్ స్థలాన్ని కాపాడాలని ముఖ్యమంత్రికి, జిల్లా కలెక్టర్‌కు, స్థానిక శాసనసభ్యులకు వినతి పత్రాలను ఇస్తున్నామని పేర్కొంటూ, ఇట్టి స్థలం వైపు ఎవరు కన్నెత్తి చూసిన సహించేది లేదని కబ్జాదారులను హెచ్చరించారు. వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి కూడా ఇట్టి విషయాన్ని తీసుకునివెళ్ళగా వారు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారనీ పేర్కొన్నారు. కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఎవరైనా స్థలం జోలికి వేస్తే ఉద్యోగులు వారిని వదిలిపెట్టారని చర్యలకు పూనుకుంటారని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే గండ్రకు అభినందనల వెల్లువ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు నియోజకవర్గంలో అంబేద్కర్ సెంటర్ వద్ద పండుగ వాతావరణంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టపాసులు పేర్చి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనకు అభినందనలు తెలియజేయడానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. పెద్ద సంఖ్యలో హాజరైన అభిమానుల, కార్యకర్తల హర్షధ్వానాలు మధ్య ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాట్ల శ్రీనివాస్, మహేష్ రెడ్డి, సజ్జనపు స్వామి, పైడిపల్లి రమేష్, క్యాతరాజు సాంబమూర్తి, పానుగంటి శీను, అంబాల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ నాయ కులు మాలతి, పద్మ, పుష్ప యూత్ నాయకులు సురేష్, గణేష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం ఉచిత 'గేట్' కోచింగ్ క్లాసులు

**ప్రజాపక్షం/కాజీపేట :** నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్‌లోని ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యయనార్థం ప్రవేశపెట్టిన ఉచిత గేట్ కోచింగ్ క్లాసులను ఇప్పుడు అన్ని వర్గాల విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ కార్యక్రమం ద్వారా జనరల్, ఓబీసీ , ఎస్సీ, ఎస్టీ తదితర వర్గాలకు చెందిన విద్యార్థులు, అలాగే ఎన్ఐటీ వరంగల్ ,వరంగల్ పరిసర ప్రాంతాల ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు ప్రయోజనం పొందవచ్చునని నిట్ వరంగల్ డైరెక్టర్ తెలిపారు.

ఈ కోచింగ్ కార్యక్రమం అన్ని ఇంజినీరింగ్ విభాగాలను కవర్ చేస్తూ 17 నవంబర్ 2025 నుండి 9 జనవరి 2026 వరకు 8 వారాలపాటు కొనసాగుతుందని, గేట్ పరీక్షకు సన్నద్ధం అవుతున్న ప్రతి విద్యార్థికి సమాన అవకాశం మరియు నాణ్యమైన మార్గదర్శకత్వం అందించాలనే ఎన్ఐటీ వరంగల్ సంకల్పాన్ని ఈ విస్తరణ ప్రతిబింబిస్తుంది న్నారు.

ఆసక్తి ఉన్న విద్యార్థులు సూచించిన మార్గదర్శకాల ప్రకారం నమోదు చేసుకుని తరగతులను హాజరు కావచ్చునని, అప్లికేషన్ ఫారం, నిబంధనలు, ఇతర వివరాలు ఎన్ఐటీ వరంగల్ వెబ్‌సైట్‌లోని నోటిఫికేషన్ల విభాగంలో ఎన్ఐటి.ఏసి.ఐన్ వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్‌లో ఆకారపు వీరలక్ష్మి ప్రభుత్వ పాఠశాలలో పేద ప్రజలకు ఉచిత వైద్య అందించడమే లక్ష్యంగా పల్లం హరీష్ వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి పాల్గొని ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. పల్లం హరీష్ మాట్లాడుతూ అమ్మ,నాన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ వైద్య శిభిరాలు,సేవా కార్యక్రమాలు చేస్తానన్నారు. కార్పొరేటర్ పల్లం పద్మ రవి, మేరిపల్లి వినయ్, బుదరపు హరికృష్ణ, బైరి ప్రతాప్,గౌడ సందీప్, రాజు, శ్రీను,సమ్మయ్య యాదవ్, కేదారి పద్మ ఉన్నారు.

## ఎస్ఆర్‌నగర్ సమస్యలు పరిష్కరించండి



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మహబూబాబాద్ హస్తినాపురం ఎస్ఆర్ నగర్ కాలనీలో పలు రోడ్డు సమస్యలు కరువు సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు మున్సిపల్ అధికారులను కోరారు. శనివారం కాలనీ కోడలు సమావేశమై వారు మాట్లాడుతూ వర్షం వస్తే రోడ్లు అద్వారంగా తయారవుతున్నాయని గుంతలు పడి ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కొత్త బజారు నుండి వచ్చే వచ్చే వరద నీరు ఎస్ ఆర్ నగర్ కాలనీ హర్షణ పురం కాలనీలో ఇళ్ల చుట్టూ చేరి రాకపోకలకు అంతరాయం జరుగుతొందని, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా కాలనీవాసుల ఇబ్బందులను గమనించి మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు ఎస్ ఆర్ నగర్ కాలనీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కాలనీవాసులు ఇబ్బందులు తొలగించేలా వరద నీటి బారినుండి కాపాడి, కాలనీలో రోడ్లు సౌకర్యం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాలనీవాసులు వాంకడోత్ రమేష్, మురళీధర్, ఏనుగు తల ఉప్పలయ్య, బాణాల శ్రీను, వరుణ్, సఫావట్ యాదగిరి, బద్రు తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికుల హక్కుల కోసం ఉద్యమించాలి




**ప్రజాపక్షం/ములుగుః** కల్లు గీత కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ అన్నారు. ఆదివారం కల్లుగీతా కార్మిక సంఘం నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా పులి నర్సయ్య గౌడ్, అధ్యక్షులుగా గుండెబోయిన రవిగౌడ్, కార్యదర్శిగా బుర్ర శ్రీనివాస్ గౌడ్‌తో పాటు జిల్లా ఉపాధ్యక్షులుగా రంగు సత్యనారాయణ గౌడ్, పులి రమేష్ గౌడ్, గాజుల ఈశ్వర్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా చిక్క అశోక్ గౌడ్, రుద్రబోయిన మల్లేష్ గౌడ్, ఉయ్యాల మధుకర్ గౌడ్, మామిండ్ల సంపత్, కమిటీ సభ్యులుగా మునిగాల సురేష్, తాటి లచ్చులు, గడ్డం రాజమౌళి, మూల రత్నాకర్ గౌడ్, నక్క యాకయ్య మొత్తం మందితో జిల్లా కమిటీని వేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్, అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌గౌడ్‌లు మాట్లాడుతూ కల్లు గీతా కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తామని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని వారన్నారు.

## మైత్రీ సూపర్ స్పెషాలిటీలో డయాలిసిస్ యూనిట్



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మైత్రి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలతో డయాసిస్ యూనిట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బాలునాయక్, సుచిత్ర ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో గిరిజనుల సౌకర్యార్థం సుదూర ప్రాంతాలకు వెళ్ళి అధిక వ్యయం ఖర్చులేకుండా ఆరోగ్యశ్రీ సేవలతో ఈ డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అత్యంత ఆధునిక సౌకర్యాలతో డయాలసిస్‌తో పాటుగా న్యూరాలజీ సేవలు, ఆర్థోపెడిక్ సేవలు ప్రారంభించినట్లు రోజురోజుకు ఆధునిక వైద్యం అందించాలనే లక్ష్యంతో రోజురోజుకూ వైద్య సౌకర్యాలను మెరుగుపరుస్తున్నట్లు వారు తెలిపారు. నిరుపేద గిరిజనులు కిడ్నీ సమస్యలతో బాధపడుతూ సుదూర ప్రాంతాలకు వెళ్ళి అధిక వ్యయం వెచ్చించి డయాలసిస్ చేయించుకోవాల్సి వస్తోందని, అటువంటి పరిస్థితుల్లో ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మానుకోట మైత్రి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్ ప్రారంభించినందుకు సంతోషంగా ఉందని,ఈ సదవకాశాన్ని డయాలసిస్ రోగులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు కోరారు. ఈ యూనిట్‌ను మానుకోట ప్రముఖ వైద్యులు డాక్టర్ బొడ్ల మధుసూధన్‌రావు, డాక్టర్ దేవిరెడ్డి, డాక్టర్ కుమారస్వామి, పలువురు వైద్యులు సందర్శించారు.

# ఎన్నికల్లో గొల్లకురమలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## జిఎంపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్




**ప్రజాపక్షం/ నర్సంపేట:** గొర్రెలు, మేకల పెంపకం దార్ల సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వంపై పోరాటం తప్పదని గొర్రెలు మేకల పెంపకం దార్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వరంగల్ జిల్లా 3వమహాసభ నర్సం పేట పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో నాగరబో యిన సారంగం, చెల్ల మల్లయ్య,మైల రాజు అధ్యక్ష నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం గొర్రెల మేఖల పెంపకం దార్ల పట్ల చిన్న చూపు చూస్తుందని, ఎన్నికల ముందు ప్రభుత్వం గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాల న్నారు. ప్రభుత్వాలు ఏళ్ల తరబడి గ్రామ సొసైటీ ఎన్ని కలు నిర్వహించకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. వెంటనే గ్రామ సొసైటీ ఎన్నికలు నిర్వహించి జిల్లాల వారిగా యూనియన్లను విభజించి జిల్లా ఎన్నికల కూడా నిర్వహించాలన్నారు. గొల్ల కురుమల జీవితాలు మారాలంటే పోరాటాల శరణ్యమని, పోరాటం లేనిది గొర్రెల పెంపకం దారుల జీవితాలు బాగుపడమని ప్రభుత్వాలు పట్టించుకోని వారు అన్నారు. హక్కులు సాధించబడాలంటే పోరాటాలకు సిద్ధం కావాలనికో రారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగయ్య, బోయిని నాగరాజు, గుండె లింగస్వామి, చందు మల్లేష్, బొడ్డు రవి, రాజుల పాటి సూరయ్య, భాష బోయిన శ్రీను, వంగ పురుషోత్తం, దాడి రాజు, పైడిపల్లి కొమురయ్య, బోళ్ల భూపాల్, కోరే యాదగిరి, కుమార్, నరేందర్ పాల్గొన్నారు.

# భద్రకాళి సన్నిధిలో హీరో రాజ్‌తరుణ్



**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** తెలంగాణలో ప్రసిద్ధి పుణ్య క్షేత్రం శ్రీ భద్రకాళి దేవస్థానం ఆలయానికి విచ్చేసిన సినీ హీరో రాజ్ తరుణ్‌ను ఆలయ సూపరింటిండెంట్, ట్రస్టు బోర్డు డైరెక్టర్ ఓరుగంటి పూర్ణచందర్ తోనుపు నూరి వీరన్న అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమా లు నిర్వహించి అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేశారు. హీరో రాజ్ తరుణ్ మాట్లా డుతూ కాకతీయుల ఆరాధ్య దైవం ఉన్నటువంటి ఓరుగల్లు భద్రకాళి అమ్మవారిని సందర్శించుకొని పూ జా కార్యక్రమాలలో నిర్వహించడం సంతోషకరంగా ఉందని తెలిపారు. ఆలయ సిబ్బందికి, ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్‌కు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు.

# పబ్లిసిటీ అసిస్టెంట్లు పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**ప్రజాపక్షం/ వరంగల్ :** వరంగల్ జిల్లా పౌరసంబం ధాల అధికారి కార్యాలయంలో ఒక పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో కెమెరామెన్), ఒక పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫో టోగ్రాఫర్), ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన 31 మార్చి 2026 వరకు పనిచేయుటకు గాను ఆసక్తి, అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. పబ్లిసిటి అసిస్టెంట్ (వీడియో కెమెరామెన్) కొరకు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నామని, ఏపీ/ తెలంగాణ స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ద్వారా జారీ చేసిన సినీ ఫోటోగ్రఫీ అర్హత ఉన్నవారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వ నున్నట్లు తెలిపారు. అదేవిధంగా పబ్లిసిటీ అసిస్టెంట్ ( ఫోటోగ్రాఫర్) కొరకు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థుల నుండి దరఖా స్తులు ఆహ్వానిస్తున్నామని, కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ నుండి ఫోటోగ్రఫీలో డిప్లొమా లేదా ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి జర్నలిజం లో డిప్లమా అర్హత గల వారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు వరంగల్ జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఈ నెల 12 బుధవారం సాయంత్రం 5.00 గంటల లోగా విద్యార్హతల జిరాక్స్ కాపీలు జత చేసి తమ దరఖాస్తును సమర్పించాలని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 27,130లు వేతనం చెల్లించబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే గండ్ర జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/గణపురం:** భూపాలపల్లి శాస నసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు గణపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరి గాయి. ఆదివారం గణపురం మండల కేంద్రంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారి జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా జరగగా ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళా లీడర్లు యువజన కాంగ్రెస్ నాయకులు మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు పాల్గొని కేక్ కట్ చేశారు.

## విద్యార్థులకు సైకిల్స్, కిట్లు పంపిణీ



**ప్రజాపక్షం/రేగొండ:** భూపాలపల్లి ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణ రావు, జన్మ దిన వేడుకలను పురస్కరించుకొని ఆది వారం గండ్ర సత్తన్న వీరాభిమాని జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు, దామరంచ పల్లె గ్రామ అధ్యక్షులు, మొట్టే కిరణ్ పటేల్ ఆధ్వర్యంలో చెంచుపల్లిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. చెంచుపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులకు నాలుగు సైకిళ్లు, 50 బ్యాగులతో పాటు పెన్నులను అందజేశారు. అనంతరం కిరణ్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరం తరం పాటుపడే ఎమ్మెల్యే గండ్ర నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఆయురారోగ్యా లతో ఉండాలన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు పుల్లూరి బాబురావు, జిల్లా వ్యవ సాయ మార్కెట్ చైర్మన్ గూటోజు కిష్టయ్య, ఉమ్మడి రేగొం మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, సూధన బొయిన ఓం ప్రకాష్, మటక సంతోష్, పాత పెల్లి సంతోష్, పిఎసిఎస్ డైరెక్టర్ బొట్ల మధుసూదన్, బండారి రవి, చిగురు మామిడి కుమారస్వామి, బోయిని కుమార్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ



**చిట్యాల:** భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలను చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో ఘనంగా నిర్వహించారని చిట్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూట్ల తిరుపతి అన్నారు. మండల కేంద్రంలో చిట్యాల కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో సత్తన్న జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.

# ప్రతిష్టాపన మహోత్సవం కరపత్రికలు ఆవిష్కరణ

ప్రజాపక్షం/గణపురం: గణపురం మండల కేంద్రంలో కాకతీయుల నాటి ప్రసిద్ధిగాం చిన శ్రీ శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం ఆలయ అర్చ కులు ముసునూరు నరేష్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదే విధంగా ఈనెల 14 15 16 తేదీల్లో గణపతి నవగ్రహ శివలింగ నందీశ్వర అష్ట బలి పీఠాల ప్రతిష్టాపన ఉత్సవానికి సంబంధించిన కరపత్రికలను గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. అదే విధంగా ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ అంగరంగ వైభవంగా నిర్వహిం చబోను ప్రతిష్టాపన మహోత్సవానికి ఆలయంలో అన్ని ఏర్పాట్లు నిర్వహించడం జరిగింది. అదే విధంగా గణపురం గ్రామంలో ఎంతో వైభవోపేతంగా నిర్వహించబో నున్న ప్రతిష్టాపన మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రతిష్టాపన మహోత్సవాన్ని తిలకించగలరని తెలిపారు. అదేవిధంగా 16వ తారీకు ఆదివారం ప్రతిష్టాపన అనంతరం ఆలయం గోపురంపై ప్రతిష్టించిన సుదర్శన చక్రానికి శత కలశ కుంభాభిషేకం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కుంభాభిషేకం 100 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుంది కాబట్టి రామాలయంలో ఈ సంవత్సరం ప్రతిష్టాపన సందర్భంగా వేదమంత్రాలతో ఈ కుంభాభిషేకం నిర్వహిం చబోతున్నాము కావున ఈ కుంభాభిషేకానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నర గలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూల శ్రీనివాస్ గౌడ్, మాదాసు అర్జున్,మాదాసు మొగిలి,పాండవుల భద్రయ్య, దయ్యాల భద్రయ్య, ఉయ్యాల బిక్షపతి, బూర రాజగోపాల్, మోటపోతుల శివ శంకర్ గౌడ్, గోరంట్ల రాజన్న,గుప్తా బత్తిని శివ శంకర్ గౌడ్, సూర్యదేవర కార్తీక్, వైనాల వెంకటేశ్వర్లు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలకు అపూర్వ స్పందన




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్‌లో ఆకారపు వీరలక్ష్మి ప్రభుత్వ పాఠశాలలో పేద ప్రజలకు ఉచిత వైద్య అందించడమే లక్ష్యంగా పల్లం హరీష్ వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా 32వ డివిజన్ కార్పొ రేటర్ పల్లం పద్మ రవి పాల్గొని ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో పల్లం హరీష్ మాట్లాడుతూ డివిజన్‌కు చెందిన పేద ప్రజలు ఆరోగంగా ఉండడమే లక్ష్యంగా అమ్మ న్నా ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ రాబోయే రోజుల్లో డివిజన్‌లో ఉచిత వైద్య శిభిరాలు, అనేక సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు. ఈరోజు ఏర్పాటు చేసిన వైద్య శిభిరంలో అనుభవజ్ఞులైన వైద్యుల ద్వారా చిన్న పిల్లల నుండి ముసలి వారి వరకు మహిళ లకు అన్ని రకాల వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పల్లం హరీష్‌తో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి, మేరిపల్లి వినయ్, బుదరపు హరికృష్ణ, బైరి ప్రతాప్, గౌడ సందీప్, రాజు, శ్రీను, సమ్మయ్య యాదవ్, కేదారి పద్మ, బ్రహ్మం, సతీష్, తాళ్లపెల్లి శివ, నీలం వినీత్, పల్లం విజయ్, గోపాల్, అంకుష్, ప్రభు సాగర్, వైద్యులు, స్థానిక డివిజన్ నాయకులు, స్థానిక డివిజన్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామిక విప్లవమే ఏకైక మార్గం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభలు జరపాలని ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం ఖిలా వరం గల్ పడమర కోటలోని విద్యార్థి అమరవీరుల స్థూపం వద్ద సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ కార్యదర్శి ప్రధాన కార్యదర్శి గోదావరి లోయ ప్రతిఘటనా పోరాట నిర్మాత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతిని నాయకులు, కార్యకర్తలు జరిపారు. న్యూ డెమోక్రసీ పార్టీ గ్రేటర్ వరంగల్ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్య క్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, జిల్లా అధికార ప్రతినిధి గంగుల దయాకర్, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, పిడిఎ స్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహే ష్‌లు మాట్లాడారు. ముందుగా విప్లవోద్యమంలో అసువులు బాసిన నాయకులకు నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్ర మంలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు ఉద్యమాల్లో పాల్గొన్నారని సిపిఐ, సిపిఎం రివి జనిస్టు రాజకీయాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా, విప్లకారులను ఏకం చేస్తూ సిపిఐ ఎంఎల్ పార్టీ ఏర్పాటుకు కృషి చేశాడని వారు అన్నారు. అరుణోదయ నాయకులు నలిగంటి విజయ్‌పాల్, బండి కుమార్, బన్న నర్సింగం, మహమ్మద్ ఖాన్, గద్దల ప్రభాకర్, గంద్రాతి హరిబాబు, మైదం సంజీవ, సుద్దాల వీరయ్య, మన్ని నారాయణ, సాంబయ్య, బండి వెంకటేశ్వర్లులతో పాటు నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# గుండ్లపల్లిలో కంటి అద్దాలు పంపిణీ



**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామం లో ఆదివారం అదే గ్రామానికి చెందిన చిట్టిపోయిన మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పైద్య పరిక్ష శిభిరం నిర్వహిం చారు. కంటి అద్దాలు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ పెంజర్ల శ్రీనివాస్‌యాదవ్, నాయకులు వెంకటేశ్‌గౌడ్, బోల్ల సదానందం, సత్యనారాయణ, తాటి కిష్టయ్య, వి.సత్యనారాయణరెడ్డి, శివరాజు, మల్లేశ్, శ్రీనివాస్‌యాదవ్, ప్రభాకర్, సిహెచ్.శ్రీనివాస్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అమరవీరులకు విప్లవ జోహార్లు!




**ప్రజాపక్షం/గోదావరిఖని :** పేదాల పక్షాన కొట్లాడిదు న్నే వానికి భూమి దక్కాలని భూస్వాములను ఎదిరించిన కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి, కొల్ల వెంకయ్య, చారు మంజుందర్, పొట్ల రామనర్సయ్య, నీలం రామచంద్రయ్య వంటి ఎందరో విప్లవ వీరులు అమరులయ్యారని వారందరికి విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న అన్నారు. ఆదివారం గోదావరిఖనిలోని ఇఫ్టూ కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించారు. అమరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అమరులు అందించిన పోరాట స్పూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బలమైన విప్లవ పోరాటాలను తీవ్రతరం చేద్దామని పిలుపునిచ్చారు. అమరుల ఆశయ సాధనకై ప్రజలు సిద్ధంగా ఉండాలని కోరారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఈదునూరి నరేష్, ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, సహాయ కార్యదర్శి ఎ.వెంకన్న, జిల్లా నాయకులు బి.అశోక్, చిలుక శంకర్, పీవోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.జ్యోతి, ఈదునూరి రామకృష్ణ, ఐ.రాజేశం, మెరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేష్, డి.బుచ్చమ్మ, ఎం. దురగ్గయ్య, కొండ్ర మొగిలి, ఎడ్ల రవికుమార్, ఆర్. రాయమల్లు, బండ పద్మ, ఎం.కొమురయ్య, ధర్మేందర్, టి.రాయమల్లు, ఎన్. రాజేందర్, శేఖర్, గడ్డి రాజు, దుర్గం పోషం, లింగయ్య, యూసుఫ్‌లు పాల్గొన్నారు.

## 18న ఇందూర్ యువత స్వచ్ఛంద సేవా సంస్థ 14వ వార్షికోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** 18న ఇందూర్ యువత స్వచ్ఛంద సేవా సంస్థ 14వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు మద్దుకూరి సాయిబాబు, బాలకిషన్ తెలిపారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 14వ వార్షికోత్సవ వేడుకలు నవంబర్ 18న స్థానిక రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో నిర్వహించామని ఆ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆదివారం ఇందూరు యువత కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. 14 ఏళ్లుగా నిర్విరామైన సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇందూరు యువత 15వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని మానవత్వపు గుండె నీడన 2025 న పేరిట ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సామాజిక సేవ కార్యక్రమాల వైపుగా ప్రతిఒక్కరికి నడిపే దిశగా ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో బాలకిషన్, రాజేష్‌శర్మ, నరేష్‌రావు, రాజు, జగన్మోహన్, రవి, లింగం పాల్గొన్నారు.

## వేంనూర్‌లో శ్రీవారి బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం వేంనూర్ గ్రామంలో ఈనెల 14వ తేదీ నుంచి 18వ తేదీ వరకు శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ సేవా కమిటి సభ్యుల తెలిపారు. స్వామివారి చతుర్థ 4వ వార్షికోత్సవం సందర్భంగా 14న గరుడ ప్రసాదం, 15న శ్రీవారి అభిషేకం, 16న శ్రీవారి కల్యాణ మహోత్స వం, 18న నాగవెల్లి పోలు దండ ప్రసాదం కా ర్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉత్స వాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పాలకుర్తి మండలంతోపాటు పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలోని పలు మండలాల నుంచి భక్తులు వేలాది సంఖ్యలో ఈ ఉత్సవాలకు తరలిరానున్నట్లు తెలిపారు.

### జమ్మికుంటలో పురవీధుల గుండా శివభక్తు నగర సంకీర్తన

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో కార్తీక మాసం స్వామివారి నక్షత్రం ఆరుద్ర నక్షత్రం సంధర్భంగా శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మలగుడిలో ఉదయం శివభక్తులు పట్టణ పురవీధుల గుండా నగర సంకీర్తన చేశారు.

## ఘనంగా చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** కా॥ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి ఘనంగా నిర్వహించామని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకులు బోనుగుల లలిత అన్నారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో వర్ధంతి సభను ఏర్పాటు చేసి అధ్యక్షులుగా కా॥ ఐఎఫ్‌టియు రాష్ట అధ్యక్షులు బి.అశోక్‌కుమార్ వ్యవహరించారు. అతిథులుగా రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు జాలపు రామిరెడ్డి, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు సైదుల పాల్గొని మాట్లాడారు. ప్రతి సంవత్సరం కా॥ సిపి రెడ్డి వర్ధంతిని గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో నకిలీ ఎన్‌కౌంటర్‌లో మరణించిన వందలాది మంది కామ్రేడ్లు నాయకుల జ్ఞాపకార్థం నిర్వహించుకుంటామన్నారు. సీపీ గ్రహాంతక ధోరణులు, కుడి విచలనం, అవకాశవాదం, వర్గ సహకారం, సీపీఐ సీపీఎం ద్వారా మెరుగుపర్చబడిన పార్లమెంటరీ మార్గాన్ని ఎదుర్కొవడానికి పోరాడి వారిని ఓడించారన్నారు. చంద్రం, పైలా రవి, డివి కృష్ణారెడ్డి, వేములపల్లి, కాంట్రామయ్య, తీసుకవచ్చిన గ్రహాంతక దొరనులను ఓడించి పార్టీలోపల రెండు లైన్లపోరాటంలో వారిని ఓడించారన్నారు. ఈ వర్ధంతి సభలో దొంతమల్ల రాములు, ప్రశాంత్, మోహన్, జీవన్, పాల్గొన్నారు.




## జమ్మికుంటలో జమాతే ఉల్మ కార్యక్రమం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** ముస్లిం మైనార్టీల జమాతే ఉల్మ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జమ్మికుంట పట్టణంలోని సువర్ణ ఫంక్షన్‌హాలులో మహమ్మద్,ముఫతి యూసఫ్ కస్మి ఇస్లామిక్‌లో తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లల పెంపకంపై తల్లిదండ్రులు చాలా శ్రద్ధ చూ పాలన్నారు. పిల్లలు తల్లిదండ్రులను గౌరవంగా చూడాలన్నారు. ప్రతి ముస్లిం యువతీ యువకు ఐదు పూటలా నమాజ్ ప్రతిరోజు చదవాలని స్పష్టం చేశారు. అనంతరం సిరాతున్ నబీ ఎగ్జామ్ వ్రాసిన ముస్లిం యువతులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హుజురాబాద్ జామా మజీద్ ఈద్గా కబ్రస్తాన్ కమిటీ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, జమ్మికుంట జమాతే ఉలమ్ సెక్రటరీ ఫసియుద్దీన్, మొహమ్మద్ నజీర్ ఖురేషి (సదర్ జమాత్ ఉలమ్), మోమిన్‌పుర సలీం భాయ్, ట్రెజరర్ జమాతే ఉలమ్, సుఫియాన్, జమాతే ఉలమ్ జనరల్ సెక్రటరీ, హుజురాబాద్ జమాతే ఉలమ్ సదర్ సహాబ్, ఇమ్రాన్ బేగ్, మోమిన్‌పుర మజీదే దారుల్ సలాం మౌలానా ముఫతి, అమీర్ బాబా, మజితే ఖాదర్ హలీమా సదర్ జాకీర్, సెక్రటరీ సర్వర్ పాషా, కాంగ్రెస్ సలీం భాయ్‌న్నారు.



## విద్యార్థులు చట్టపరమైన అవగాహన కలిగి ఉండాలి



**ప్రజాపక్షం /శ్రీరాంపుర్ :** విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు చట్టపరమైన అంశాల మీద అవగాహన కలిగి ఉండాలని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఫోక్సో) రాంబాబు, చీఫ్ లీగల్ ఎయిడ్ సర్వీస్ అధికారి సందని అన్నారు. ఆదివారం జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా నస్పూర్ లోని కస్తూర్బ గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ)లో జిల్లా న్యాయ సేవల సంస్థ, మంచిర్యాల షీ టీమ్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ సేవలు, షీ టీమ్ కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులకు న్యాయ అవగాహన, మహిళల భద్రత, షీ టీం సేవల ప్రాముఖ్యత, న్యాయ సహాయం పొందే మార్గాల గురించి వివరణాత్మకంగా తెలియజేశారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని సంబంధిత ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మౌనిక, న్యాయ సేవల సిబ్బంది, షీ టీమ్ సభ్యులు సతీష్, శ్రీలత విద్యార్థులు పాల్గొన్నారు.

## పదోన్నతులు పొందిన క్లాస్మేట్స్‌కు సన్మానం



**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండల కేంద్రంలోని 198687 లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రమోషన్ పొందిన నాలుగురు పూర్వ విద్యార్థులను తోటి పూర్వ విద్యార్థులు జన్నారం మండల కేంద్రంలోని పీ ఆర్ టీ యూ భవన్ లో ఘనంగా సన్మానించారు. జగిత్యాల లో జిల్లా మైనార్టీ కార్పొరేషన్ వెల్పర్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన ఆర్. చిత్రు పటేల్, ఉట్నూర్ మండలం లో ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయునిగా పదోన్నతి పొందిన సీ హెచ్. లక్ష్మ ణ్,మంచిర్యాల మహిళ పోలీస్ స్టేషన్లో ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందిన దస్తగిరి, జగిత్యాలలో ఏ ఆర్ ఎస్ ఐ గా పదోన్నతి పొందిన జీ నర్సయ్య ను ఘనంగా సన్మానించ్చారు.ఈ కార్యక్రమం లో 30 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పీ ఆర్ టీ యూ మండల ప్రెసిడెంట్ కట్టా రాజమౌళి, సంఘం నాయకులు అనుముల రాజన్న, రాజారావు లు చిత్రు పటేల్ ను సన్మానించారు.

## ఆపదలో ఉన్న వడ్రంగికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం /కౌటాల :** మండలంలోని ధనుర్వెట్టి గ్రామానికి చెందిన వడ్రంగి నాగుల లక్ష్మీనారాయణ ఇటీవల పక్షవాతానికి గురికావడంతో మండలంలోని వడ్రంగులు ఆదివారం అతనికి తమ వంతుగా ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వడ్రంగుల సంఘం మండల అధ్యక్షుడు ఉప్పుల వెంకటేష్ మాట్లాడుతూ పని చేసుకుంటేనే తమ లాంటి కూలీలకు కుటుంబ పోషణ అందుతుందని, లేకపోతే తమ కష్టాలు చాలా ఇబ్బందికరంగా ఉంటాయని తెలిపారు. అందుకే సంఘం తరపున ఎంతో కొంత ఆర్థిక సహాయం చేసినట్లు ఆయన వివరించారు. వడ్రంగులను ప్రభుత్వం ఆదుకుని ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఆయన వెంట సంఘం నాయకులు చెన్నూర్ పద్మాకర్, సురేష్, నారాయణ, తులసీరాం లు ఉన్నారు.

